ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.30.12.2025 సమయం. 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రభుత్వ వ్యవస్థల ఆధునీకరణ, సరళీకృత పాలన, సమ్మిళిత ప్రగతికి పునాదులను పటిష్టం చేసిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

2. వికసిత్ భారత్ సాకారం చేయడంలో విద్య నిర్ణయాత్మక పాత్ర పోషిస్తుందని ఉప రాష్ట్రపతి సీపీ. రాధాకృష్ణన్ తెలిపారు.

3. యువ రచయితల్లోని ప్రతిభను వెలికితీసేందుకు నిర్వహించిన పీఎం యువ 3వ దశ పోటీల్లో 22 భారతీయ భాషలు, ఆంగ్లం నుంచి 43 రచనలు ఎంపికయ్యాయి.

4. వచ్చే నెల గణతంత్ర దినోత్సవ పరేడ్ లో 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన 2 వేల 400 మంది ఎన్సీసీ క్యాడెట్లు పాల్గొననున్నారు.

------------------------------

## Pm reform article

భారత్ సంస్కరణల ఎక్స్ప్రెస్ ఎక్కిందని, ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తున్నదని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చెప్పారు. సామాజిక మాధ్యమంలో ఈరోజు ఒక వ్యాసాన్ని పొందుపరుస్తూ ఈనాడు ప్రపంచం భారతదేశం వైపు విశ్వాసంతో, నమ్మకంతో చూస్తున్నదని తెలిపారు. దేశ ప్రగతి శీఘ్రతరమై తద్వారా చోటుచేసుకుంటున్న తదుపరి తరం సంస్కరణలను ప్రపంచం ప్రశంసిస్తున్నదని అన్నారు. యువతరం, అచంచల స్ఫూర్తి తో కూడిన భారత జనాభా

సంస్కరణల వేగానికి ప్రధాన చోదక శక్తిగా నిలుస్తున్నదని నరేంద్ర మోడీ ఆ వ్యాసంలో వివరించారు. వివిధ రంగాల్లో  భారత్ నూతన మార్గం వేసిందని, దీనివల్ల దేశ ప్రగతి సుస్థిరమైందని,ఈ నేపథ్యంలో 2025 సంవత్సరం సంస్కరణల సంవత్సరంగా మారిందని వివరించారు. ప్రభుత్వం వ్యవస్థల ఆధునీకరణ, సరళీకృత పాలనతో దీర్ఘకాలిక సమ్మిళిత ప్రగతికి పునాదులను పటిష్టం చేసిందని పేర్కొన్నారు.

**NSD**

**-------------------------**

**Pm - Economist**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈరోజు నీతి ఆయోగ్ లో  జరిగిన సమావేశానికి అధ్యక్షత వహించారు. 2026-27 కేంద్ర బడ్జెట్ నేపథ్యంలో ప్రముఖ ఆర్థికవేత్తలు, వివిధ రంగాల నిపుణుల అభిప్రాయాలను, సలహాలను తెలుసుకున్నారు. ప్రస్తుత ఆర్థిక పరిస్థితి, భవిష్యత్తు ప్రాధాన్యాలపై వారి అంచనాలు, అభిప్రాయాలు తెలిపేందుకు ఈ సమావేశం వేదికగా నిలిచింది. సూక్ష్మ ఆర్థిక సుస్థిరతను పటిష్ట పరచడం, ఎదురయ్యే సవాళ్లను పరిష్కరించడం ద్వారా అభివృద్ధికి దోహదం చేసే అంశాలపై చర్చ సాగింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, నీతి ఆయోగ్ ఉపాధ్యక్షుడు సుమన్ బేరీ, నీతీ ఆయోగ్ సీఈఓ బీవీఆర్ సుబ్రమణ్యం, ఇతర సీనియర్ అధికారులు హాజరయ్యారు.

**NSD**

**-------------------------**

**Pm Puri article**

ప్రధానమంత్రి సామాజిక మాధ్యమంలో పొందుపరిచిన రిఫార్మ్ ఎక్స్ప్రెస్ వ్యాసం పట్ల కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పురి హర్షం స్పందించారు. కార్మిక చట్టాల నుంచి వాణిజ్య ఒప్పందాల వరకు, ఇంధనం, మార్కెట్ సంస్కరణలు దేశాభివృద్ధి  విశ్వసనీయత, సుస్థిరత, దీర్ఘకాలిక విశ్వాసంపై నిర్మితమవుతున్నాయని అన్నారు.

**NSD**

**-------------------------**

**VP- KERALA VISIT**

వికసిత్ భారత్ ను రూపొందించడంలో విద్య నిర్ణయాత్మక పాత్ర పోషిస్తుందని ఉప రాష్ట్రపతి సీపీ. రాధాకృష్ణన్ తెలిపారు. ఇందు కోసం కృత్రిమ మేథతో సహా కొత్త సాంకేతికతలను సమాజ శ్రేయస్సు కోసం బాధ్యతయుత విధానంలో యువత వినియోగించుకోవాలని సూచించారు. తిరువనంతపురంలోని మార్ ఐవనియస్ అటానమస్ కాలేజీ ప్లాటినమ్ జూబ్లి ఉత్సవాల ముగింపు సభలో ఉప రాష్ట్రపతి ఈ రోజు పాల్గొన్నారు. యువత దేశ భవిత అని ఉప రాష్ట్రపతి అన్నారు. ఉపాధి అవకాశాలను సృష్టించేందుకు దేశీయ పరిజ్ఞానాలను అభివృద్ధి పరచవలసిన అసరం ఉందని తెలిపారు. ప్రపంచ వేదికపై మన దేశాన్ని పటిష్టంగా నిలిపే విషయంలో సామాజిక సామరస్యం ముఖ్యమైందని కూడా ఆయన తెలిపారు. గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్, ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ తదితరులు పాల్గొన్నారు.

**NSD**

**-------------------------**

**JHARKAHND- PRESIDENT GUMLA**

జార్ఖండ్ లో గుమ్లా జిల్లాలో అంతర్ రాజ్య జన సాంస్కృతిక్ సమారోహ్ కార్తీక్ జాతర సమాపనోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. .గిరిజనుల అభివృద్ధి కోసం కృషి జరగవలసి ఉందని, ఇందు కోసం అవిరళ సేవలందించిన బాబా కార్తీక్ ఓరాన్ చిరస్మరణీయులని అన్నారు. కార్తీక్ జాతర ద్వారా విద్య కోసం జరిగే కృషి బాబా కార్తీక్ ఓరాన్ కు తగిన నివాళిగా నిలుస్తుందని రాష్ట్రపతి తెలిపారు.

**NSD**

**-------------------------**

**Pm -Yuva 3.0 results**

యువ రచయితల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించే పీఎం యువ మూడోదశ పథకం పోటీ ఫలితాలను కేంద్ర విద్యాశాఖ ఈరోజు ప్రకటించింది. 22 భారతీయ భాషలు, ఆంగ్లం నుంచి 43 రచనలు ఎంపికయ్యాయి. ఆరు నెలలపాటు ప్రముఖ రచయితల పర్యవేక్షణలో ఎంపికైన రాతప్రతులను పుస్తకాలుగా రూపొందించనున్నట్లు విద్యాశాఖ తెలిపింది. ఎంపికైన

రచయితలకు నెలకు 50 వేల రూపాయల ఉపకార వేతనం తో పాటుగా ప్రచురించిన పుస్తకం పైన జీవిత పర్యంతం 10% రాయల్టీ అందజేస్తారు. పీఎం యువ మూడోదశ కింద మొదటి విడత పుస్తకాలు వచ్చే సంవత్సరం ప్రచురిస్తారు. మన దేశ ఆలోచనలు,భావాలను సాహిత్యం లో శక్తివంతంగా చిత్రించే యువ తరం రచయితలను ప్రోత్సహించే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపడుతున్నారు.

**NSD**

**-------------------------**

**PM-RUSSIAN PRESIDENT**

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ నివాసంపై ఉక్రెయిన్ దాడి చేసిందని వచ్చిన వార్తల పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఉభయ దేశాల మధ్య ఉద్రిక్తలు నివారించి శాంతిని నెలకొల్పేందుకు ప్రస్తుతం కొనసాగుతున్న దౌత్యపరమైన చర్యలు సరైన విధానమని మోదీ సామాజిక మాద్యమంలో తెలిపారు. ఈ చర్యలు ఫలించే విధంగా సంబంధిత వర్గాలు దృష్టి పెట్టాలని సూచించారు.

**NSD**

**-------------------------**

**JAISHANKAR-DHAKA VISIT**

బంగ్లాదేశ్ పూర్వ ప్రధాన మంత్రి, బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ అధ్యక్షురాలు బేగం ఖలిదా జియా అంత్యక్రియల్లో పాల్గొనేందుకు మన  విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ రేపు ఢాకా వెళతారు. భారత ప్రభుత్వం, ప్రజల ప్రతినిధిగా ఆయన బేగం ఖలిదా అంత్యక్రియలకు హాజరవుతారు.

**NSD**

**-------------------------**

**EVE. JITENDRA - YEAR END PC**

దేశంలో ఈజ్ ఆఫ్ లీవింగ్, ఈజ్ ఆఫ్ వర్కింగ్ లక్ష్య సాధనకు పరిపాలన సంస్కరణలు చేపట్టడం కోసం 2025 సంవత్సరాన్ని అంకితం చేశామని కేంద్ర సిబ్బంది వ్యవహారాలు, ప్రజా సమస్యలు, పంఛన్లశాఖ సహాయ మంత్రి జితేంద్ర సింగ్ చెప్పారు. కొత్త ఢిల్లీలో ఈ రోజు

సంవత్సరాంతపు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... జీవన సరళీకరణ లక్ష్యం కోసం అందించిన సేవలు పనుల వ్యవస్థను కూడా సరళీకరించాయని తెలిపారు. రోజ్ గార్ మేళా, ప్రజా సమస్యల పరిష్కారం నియంత్రణ వ్యవస్థ మొదలైన అంశాల్లో పలు శాఖలు సాధించిన విజయాలను మంత్రి ఈ సందర్భంగా ప్రస్తావించారు.

**BYTE – JITENDRA SINGH**

సిబ్బంది వ్యవహారాలు, శిక్షణ శాఖ కార్యదర్శి రచన షా మాట్లాడుతూ.. 2025లో 3 పర్యాయాలు నేషనల్ రోజ్ గార్ మేళాలు నిర్వహించామని వీటిలో వివిధ మంత్రిత్వ శాఖల్లో లక్షన్నర మందికి నియామక పత్రాలు జారీ చేశామని పేర్కొన్నారు.

**NSD**

-------------------------

**Civil aviation - Dhruv NG.**

బెంగళూరులోని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ హెలికాప్టర్ డివిజన్లో జరిగిన కార్యక్రమంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ఈరోజు ధృవ ఎన్జీ సివిల్ వేరియంట్ హెలికాప్టర్ ను ప్రారంభించారు. హెలిక్యాప్టర్ లోని దేశీయ పరిజ్ఞానంతో రూపొందించిన శక్తి ఇంజిన్కు పౌర విమానయాన డైరెక్టర్ జనరల్ ధృవీకరణ పత్రం లభించింది.హెచ్ ఏ ఎల్ పౌర విమానయాన రంగంలో ప్రవేశిస్తున్న ఈ తరుణం ప్రత్యేకమైనదని రామ్మోహన్ నాయుడు సందర్భంగా అన్నారు. పౌర విమానయాన రంగంలో ఆత్మ నిర్భరతకు ఈ ధ్రువ హెలికాప్టర్ పెద్ద ఊతమిస్తుందని కూడా అన్నారు.

**BYTE - RAM MOHAN NAIDU**

**NSD**

-------------------------

**NCC - REPUBLIC DAY PARADE**

వచ్చే జనవరి 26న జరిగే గణతంత్ర దినోత్సవ పరేడ్ లో 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన 2 వేల 400 మంది ఎన్సీసీ క్యాడెట్లు పాల్గొననున్నారు. ఇంతకుముందు

పాల్గొన్న వారి కంటే ఈ సంఖ్య అత్యధికమని రక్షణ శాఖ తెలిపింది. ఈసారి యుత ఎక్స్ ఛేంజ్ ప్రోగ్రామ్ కింద 25 స్నేహపూర్వక దేశాలకు చెందిన క్యాడెట్లు, అధికారులు కూడా గణతంత్ర దినోత్సవంలో పాల్గొంటారని పేర్కొంది. ఈ రోజు న్యూఢిల్లీలో 2026 ఎన్సీసీ రిపబ్లిక్ డే క్యాంప్ ప్రారంభమైంది.

**NSD**

**------------------------**

**GAURAV DP-I**

**30.12.2025**

**FUR REV.PM - ECONOMIST**

**Prime Minister Narendra Modi today interacted with eminent economists and sectoral experts at NITI Aayog in New Delhi and sought their views and suggestions ahead of the Union Budget 2026-27.** The meeting served as a platform for experts to share their views and assessments on the country’s current economic situation and future priorities. The meeting covered discussions in areas where further reforms may be required to support growth, strengthening macroeconomic stability and addressing emerging challenges. The interaction at NITI Aayog provided valuable insights as the government prepares for the next phase of economic planning. **Union Finance Minister Nirmala Sitharaman, Vice Chairman Suman Bery, CEO BVR Subrahmanyam and Senior officials attended the meeting.**

**<><>DIPENDRA/1802 HRS**

**GAURAV EP-I 30-12-2025**

**JAISHANKAR-DHAKA VISIT**

External Affairs Minister Dr. S. Jaishankar will visit Dhaka tomorrow to attend the funeral of former Prime Minister of Bangladesh and Chairperson of the Bangladesh Nationalist Party, Begum Khaleda Zia. Dr Jaishankar will represent the Government and people of India at the funeral of Begum Khaleda Zia.

**AKSHIT/ANAND/1817 HRS**